# ఉత్సాహంగా 'అడెక్స్' అవార్డులు







అడెక్స్ విజేతల ఆనంద హేల..., ల్యాంకో ఓటీసీ బృందానికి మల్టీమీడియా క్యాంపెయిన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందజేస్తున్న సాక్షి ఏడీవీటీ విభాగం డైరెక్టర్ కేఆర్‌పీరెడ్డి, వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సిటీబ్యూరో, న్యూస్‌లైన్

హైదరాబాద్ అడ్వర్టయిజింగ్ క్లబ్, 'సాక్షి' దినపత్రిక సంయుక్తంగా నిర్వహించిన అడెక్స్-2008 అవార్డుల ప్రదానోత్సవం కన్నుల పండుగగా జరిగింది. హోటల్ తాజ్‌కృష్ణలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకటనల రంగంలో విశేష కృషి చేసిన ఔత్సాహికులను ఘనంగా సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో హైదరాబాద్ అడ్వర్టయిజింగ్ క్లబ్ వ్యవస్థాపకుడు ఎస్.కె.ఖన్నా, అక్షర అడ్వర్టయిజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.సీలమేఘం, సిమ్మలగడ్డ పాండే పన్ సీతాపో బి.వెంకట్, ప్రగతి ప్రింటర్స్ ఎం.డీ. పరుచూరి నరేంద్ర తదితరులున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, కార్పొరేట్, ప్రొడక్ట్ తదితర 45 విభాగాల్లో అవార్డులు అందజేశారు. ల్యాంకో ఓటీసీ 'మల్టీమీడియా క్యాంపెయిన్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కింది. 'సాక్షి' దినపత్రిక అడ్వర్టయిజింగ్ విభాగం డైరెక్టర్ కె.ఆర్.పి రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. బెస్ట్ కంటిన్యూయింగ్ క్యాంపెయిన్‌గా డీబీట్ హిగ్స్, ఫొటోగ్రాఫ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అచ్చే స్వామి, ఇలస్ట్రేషన్ ఆఫ్ ది ఇయర్‌గా శేఖర్, వెబ్‌సైట్ ఆఫ్ ది ఇయర్‌గా క్రీమ్ హాస్పిటల్స్ అవార్డులు దక్కించుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత రష్యన్ మోడల్స్ ప్రదర్శించిన ఫ్యాషన్ షో అలరించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ అడ్వర్టయిజింగ్ క్లబ్ వెబ్‌సైట్‌ను కె.ఆర్.పి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అడ్వర్టయిజింగ్ క్లబ్ అధ్యక్షుడు సర్వేందు, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రామిరెడ్డి, ఆల్ట్ నైటింగ్ కమిటీ చైర్మన్ వెంకట్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




రష్యన్ మోడల్స్ విన్యాసం...